# 6 పరిసరాల విజ్ఞానం - సామర్థ్యాలు - పరీక్షాంశాలు

© SCERT not to be republished

**1. విషయావగాహన :**

పాఠ్యపుస్తకంలోని పాఠాలకు సంబంధించిన వివిధ విషయాలను పిల్లలు అవగాహన చేసుకోవాలి. వీటిని దైనందిన జీవితానికి అన్వయించుకోవాలి. ఉదాహరణల్విడం, పోలికలు భేదాలు చెప్పడం, వర్గీకరించడం, వివరించడం, కారణాలు చెప్పడం వంటివి చేయగల్గాలి.

విషయావగాహన సామర్థ్యాన్ని పరిశీలించుటకు ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఇవ్వబడినవి.

**ఉదా:-** 1) ఇంటి పైకప్పు ఏటవాలుగా ఉంటాయి ఎందుకు?

2) ఎడ్లబండికి, ట్రాక్టర్‌కు భేదాలు చెప్పండి?

3) నీరు లేకుంటే ఏమౌతుంది?

4) ఆట వస్తువులు లేకుండా అడే ఆటకు ఉదాహరణలివ్వండి?

5) మనం తినే వివిధ రకాల ఆహార పదార్థాల పేర్లు రాయండి.

6) నియమాలు ఎక్కడెక్కడ ఉంటాయి? ఎందుకు వీటిని పాటించాలి?

7) ఖండాలు, మహాసముద్రాల పేర్లు రాయండి?

8) వరదలు వచ్చినప్పుడు మత్స్యకారులు ఏవిధంగా నష్టపోతారు?

**2. ప్రశ్నించడం - పరికల్పన చేయడం :**

పిల్లలు తాము చూసిన విన్న వాటి గురించి, సన్నివేశాలు, సంఘటనలు పరిసరాల గురించి ప్రశ్నించగలగాలి?

1) మేరి, రజనీ వాళ్ళ ఇంటికి వెళ్ళింది. వాళ్ళమ్మ వంట చేయడం చూసి, మేరి రజనీ వాళ్ళ అమ్మను వంటల గురించి రకరకాల ప్రశ్నలు అడిగింది. మేరి ఏమేమి ప్రశ్నలు అడిగి వుంటుంది. మీరైతే ఏ ప్రశ్నలు అడుగుతారు?

2) జోసఫ్ హైదరాబాద్‌లో తాను చూసిన అపార్ట్‌మెంట్‌లో, పైపులలో నివాసముండే వారి గురించి, అక్కడి వసతుల

గురించి తెలుసుకోవడానికి వాళ్ళ మామయ్యను కొన్ని ప్రశ్నలు అడిగినాడు, అవి ఏమైఉంటాయో రాయండి?

3) మీ పాఠశాలకు కుండలు చేసే రాజయ్య, బొమ్మలు చేసే సీతమ్మ వస్తే మీరు ఏయే ప్రశ్నలు అడుగుతారు?

4) అఖిల చెరువులో చూసిన నీటి మొక్కలను గురించి తెలుసుకోవడానికి అక్కడ ఉన్న రామయ్య తాతను ప్రశ్నించింది? అఖిల ఏయే ప్రశ్నలు అడిగి ఉంటుంది? ఆ ప్రశ్నలు రాయండి.

5) మీ వంశవృక్షం గురించి తెలుసుకోవడానికి మీ తాతయ్యను ఏయే ప్రశ్నలు అడుగుతారో రాయండి?

6) పాఠంలోని గుండె, జీర్ణవ్యవస్థ, నాడీవ్యవస్థ పటాలు చూడండి. వాటి గురించి తెలుసుకోవడం కోసం ఏ ప్రశ్నలు వేస్తావు?

7) రాము పొలంలోని చెట్టుకు ఉన్న తేనెపట్టును చూశాడు దాని గురించి తెలుసుకోవడానికి, వాళ్ళ నాన్నను ఏయే ప్రశ్నలు అడిగి ఉంటాడు?

### 3. ప్రయోగాలు - క్షేత్రపరిశీలనలు :

పిల్లలు చిన్న చిన్న ప్రయోగాలు చేయడం ద్వారా విషయాన్ని గ్రహించి వివరించగలగాలి, తాము ప్రయోగాలు ఎలా చేశారో ఏమేమి ఉపయోగించారో క్రమపద్ధతిలో చెప్పగలగాలి.

**ఉదా :-** 1) నూరిన మందారపు ఆకును ఎడమ చేతికి, గోరింటాకును కుడి చేతికి పెట్టుకోండి. రెండు గంటల తర్వాత ఏం జరిగిందో చెప్పండి.

2) అట్టలతో ఇంటి నమూనాలు తయారు చేసి, ఇంటిపై కప్పు కొన్ని ఏటవాలుగా, సమాంతరంగా కొన్ని వేసి నీరు పోసి చూడండి. చెప్పండి.

3) రెండు గ్లాసులలో నీటిని తీసుకొని ఒక దానిలో మీ చేతిని ముంచి కడగండి. నీటిని పరిశీలించండి. నీరు ఎందుకు మురికిగా మారిందో చెప్పండి.

4) గుండె ఎప్పుడెప్పుడు వేగంగా కొట్టుకుంటుందో పరిశీలించి రాయండి?

### 4. బొమ్మలుగీయడం - పటనైపుణ్యాలు నమూనాలు తయారు చేయడం ద్వారా భావప్రసారం. :

పిల్లలు బొమ్మలు గీయడం ద్వారా, తరగతి గది. పాఠశాల, వీధి, గ్రామము మొదలగు పటాలను గీయడం ద్వారా విషయాన్ని గ్రహించగలగాలి. పాఠ్యాంశాలకు చెందిన చిత్రాలు గీయడం, రంగులు వేయడం వంటివి చేయగలగాలి. పటాలలో ఉండే గుర్తుల ఆధారంగా సమాచారాన్ని గ్రహించగలగాలి.

**ఉదా :-** 1) మీకు నచ్చిన ఆట వస్తువుల బొమ్మలు గీసి, రంగులు వేయండి?

2) మీకిష్టమైన పండ్ల బొమ్మలు గీయండి రంగులు వేయండి?

3) మీ పాఠశాల పటము గీసి, గేటు, నల్లబల్ల, బోరు ఉండే ప్రదేశాలను గుర్తులతో పటంలో సూచించండి?

4) 108, ఫైర్ఇంజన్ వాహనాల బొమ్మలు గీయండి?

5) ఆహారపు పిరిమిడ్ బొమ్మ గీయండి?

### 5. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు :

పిల్లలు ఇతరులను అడగడం ద్వారా, చూడడం ద్వారా, చదవడం ద్వారా సమాచారాన్ని గ్రహించాలి. ఇలా గ్రహించిన సమాచారాన్ని పట్టికలో నమోదు చేయాలి. సమాచార పట్టికలు చూసి విశ్లేంచగలగాలి. నిర్ధారలు, సాధారణీకరణాలు చేయగలగాలి.

© SCERT not to be republished

పాఠాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనుల్లో పాల్గొనాలి. వాటిని తరగతి గదుల్లో ప్రదర్శించి వివరించగలగాలి.

ఉదా॥ 1) మీ గ్రామంలోని సామాజిక సంస్థల పేర్లు అవి చేసే పనులు తెలుసుకొని పట్టికలో రాయండి.

| క్ర.సం | సామాజిక సంస్థ పేరు | అవి చేసే పనులు |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | | |

2) గాలితో పనిచేసే వస్తువుల వివరాలు సేకరించండి. వాటి పేర్లు రాయండి. ఒక్కొక్క దానికి గాలితో గల సంబంధం గురించి రెండేసి వాక్యాలు రాయండి.

3) మొక్కను నాటి సంరక్షిస్తూ రోజు వారి మార్పులను రాయండి.

విత్తనం నాటిన తేది : -----------

మొలక వచ్చిన తేది : -----------

15 రోజుల మొక్క ఎత్తు, ఆకుల సంఖ్య : -----------

30 రోజుల మొక్క ఎత్తు, ఆకుల సంఖ్య, కొమ్మల సంఖ్య : -----------

60 రోజుల మొక్క ఎత్తు, ఆకుల సంఖ్య, కొమ్మల సంఖ్య : -----------

4) మీకు తెలిసిన ఎవరైన రైతు దగ్గరకు వెళ్ళండి. వాళ్ళు కూరగాయలు పెంచడానికి ఏమేం చేస్తారో తెలుసుకొని వరుస క్రమంలో చెప్పండి.

5) మన రాష్ట్రానికి / దేశానికి పేరు తెచ్చిన ఐదుగురు క్రీడాకారుల వివరాలను సేకరించి పట్టికలో రాయండి.

| క్ర.స | ఆటగాళ్ళ పేర్లు | ఆడే ఆట | పాల్గొన్న పోటీలు | సాధించిన విజయాలు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

© SCERT not to be republished

**ప్రశంస - విలువలు, జీవవైవిధ్యం పట్ల ...... కలిగి ఉండడం :**

పిల్లల్లో మంచి వైఖరులను పెంపొందించాలి. జంతువులు, పక్షులు, మొక్కలు తమ చుట్టూ ఉన్న సమాజంలోని వ్యక్తులలో ఉండే గొప్పదనాన్ని గుర్తించగలగాలి. ప్రశంసించగలగాలి. దయ, సహకారం తదనుభూతి, కలిసి పని చేయడం, వంటి లక్షణాలు పిల్లల్లో పెంపొందించాలి. తోటి వారిని ప్రశంసించగలగాలి. సమాజంలో, పరిసరాల్లో ఉండే వైవిధ్యాలను గుర్తించి ప్రశంసించగలగాలి. విభిన్నమైన ఆహారపు అలవాట్లను, జీవన విధానాలను, సంస్కృతులలోని గొప్పతనాన్ని ప్రశంసించగలగాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను అలవర్చుకోవాలి. తమ పనులు తాము చేసుకోవడం కుటుంబంలోని వృద్ధులను ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి సహకారం అందించాలి.

ఉదా॥ 1) మీ తరగతిలో ఆకులతో ఎవరు బాగా బొమ్మలు తయారు చేశారు? ఏయే బొమ్మలు తయారు చేశారు? అవి బాగున్నాయని మీకు ఎందుకు అనిపించింది?

2) మీ స్నేహితురాలు పాఠశాల ఆవరణలో కొన్ని మొక్కలు నాటి జాగ్రత్తగా పెంచుతోంది. ఏడాది తర్వాత ఆ మొక్కలకు పుట్టిన రోజు వేడుకలు కూడ నిర్వహించింది ఆమె వాటి పట్ల తీసుకున్న చర్యలు చూసినపుడు మీకేమనిపిస్తుంది?

3) మన సంస్కృతికి సంబంధించిన అంశాలలో మీకు బాగా నచ్చినవి ఏవి? వీటిని మీరు కాపాడడానికి ఏం చేస్తారు?

4) ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల పట్ల మనం ఎలా ప్రవర్తించాలి? ఎలాంటి సహాయం అందించాలి.

5) చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవడం అవసరమా? చర్చించండి.

©SCERT not to be republished